

# తీరని సమస్య

—శేషగిరి

## విద్యార్థినుల కథల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన కథ

"అమ్మా! నేను బి. ఏ. చదువుతానే. ఇంతటితో చదువాపేసి ఇంట్లో కూర్చుంటే నాకేం తోస్తుంది చెప్పు?'' అంటోంది అక్క శ్యామల.

"చాలు చాల్లే ఇంత చదివిందే ఎక్కువ. మా రోజుల్లో మేం ఏం చదువుకున్నాం! సంసారాలు చేయటంలే! ఎంత చదివినా ఆడవాళ్ళు పెళ్ళి చేసుకోక తప్పదు, పిల్లల్ని కనక తప్పదు. ఇంట్లో కూర్చుని నా దగ్గర వంట నేర్చుకో! మొగుడికి వండి పెట్టటం కన్నా పెళ్ళానికేంగావాలేమిటి?'' అంటోంది అమ్మ.

"చాల్లేమ్మా. మీ కాలం వేరు. మా కాలం వేరు. ఆ కాలంలో నువ్వు నాలుగోక్లాసు చదివినా అదే భాగ్యమని "లా'' చదివిన నాన్నగారు కాబట్టి చేసుకొన్నారు. ఈ కాలంలో బి. ఏ చదివిన మొగుడు తన పెళ్ళాం కూడా బి. ఏ చదివి తనతో పాటు ఉద్యోగం చేయాలని కోరుకొంటున్నాడు. పెళ్ళానికి డిగ్రీ లేదని చెప్పడానికి నామోషిగా భావిస్తున్నాడు, ఈనాటి యువకుడు. ఇప్పుడు నాకు చదువు చెప్పించకపోతే డిగ్రీ లేదనే వంకతో పెళ్ళే కాదు. ఆ తర్వాత నీ ఇష్టం. నీ కళ్ళ ఎదురుగుండా పడివుంటాను అంతే!'' అంటూన్న అక్కయ్యతో, "నువ్వూరుకోమ్మా, నిన్ను నేను చదివిస్తానుగా! మీ అమ్మ యిష్టమేమిటమ్మా, ఈ చదువురాని మొద్దుతో నేను ఎన్ని తంటాలుపడ్డానో ఆ భగవంతుడికి తెలుసు! మీ చిన్నప్పుడు ఎక్కడికైనా బయటికి నాతోబాటు తీసుకెళ్ళమంటే భయపడే వాడిని, నల్గురిలో తలవంపులు ఎక్కడ కల్గుతాయో నని!'' అంటున్నారు నాన్నగారు.

ప్రక్కగదిలో కూర్చుని చదువుకొంటున్న నేను వీళ్ళ మాటలు వింటూ ఆలోచిస్తూ కూర్చున్నాను. "ఈ అమ్మ పెద్ద చదువులు చదువుకోలేదు కాబట్టి ఆడపిల్లలందరికీ పెద్ద చదువులెందుకు? ఎస్. ఎస్. ఎల్. సి. చాలదా? అంటుంది. ఈ కాలాన్ని బట్టే ఆడపిల్ల డిగ్రీ చదువులు చదువుకొని తీరాలి. పూర్వకాలంలో అమ్మమ్మలు, అయ్యమ్మలు ఏమీ చదువుకోలేదు. వాళ్ళకి అతి చిన్నప్పుడు మహా వుంటే ఏడెనిమిది ఏళ్ళకల్లా పెళ్ళిళ్ళు చేసేసి పదమూడేళ్ళకల్లా అత్తారింటికి పంపించేసేవారు. పదహారు, పదహేనుకల్లా పిల్లలు మొదలు. నలభై మూడు, నలభై ఐదుదాకా పిల్లల్ని కంటూవుండే వాళ్ళు. మరి ఇప్పుడీకాలం మారింది. ఆడపిల్లకి పెళ్ళి అవటమే ఇరవైదాటాక అవుతోంది. ఇద్దరు, ముగ్గురు పిల్లలతో స్టాప్ చేసేసుకొంటున్నారు. ఆ కాలంలో ఇంతగా వస్తువుల ధరలు ఎక్కువగా లేవు. కాబట్టి ఇంటి యజమాని సంపాదన ఇల్లు గడవటానికి సరిపోయేది. మరి ఇప్పుడో—వస్తువుల ధరలు మండిపోతున్నాయి. ఇంటి యజమానితో బాటు, ఇల్లాలో, కొడుకో, కోడలో, కూతురో, ఉద్యోగానికి వెళ్ళటం తప్పటం లేదు. అమ్మ పాత కాలపు సిద్ధాంతాలు మాట్లాడుతుందేమిటి? భర్త భార్యకి వంటలో సహాయం చేసి ఉద్యోగాలకు వెళ్ళే రోజులు వచ్చాయిప్పుడు. అక్క క్లాస్‌మేట్ సరస్వతి వాళ్ళ అమ్మగారు ఆ కాలం ఆవిడే. అయినా ప్రతి ఆడపిల్ల చదువుకోవాలని సరస్వతి వాళ్ళ నాన్నగారికి ఇష్టం లేకపోయినా ఆవిడ పట్టుదలగా కూతుళ్ళను చదివిస్తోంది. పక్కింటి శ్యామలా వాళ్ళ అమ్మగారు గ్రాడ్యుయేట్. ఆవిడా కూతుర్ని పెద్ద చదువులు చదివించాలని చూస్తోంది. తల్లులు పైచదువులు చదువుకోకపోవటం వల్ల వాళ్ళ పిల్లల్ని చదువుకోవటానికి సపోర్ట్ చేయకపోవటం ఈ కాలపు పిల్లలకు ఒక సమస్యగా తయారైంది. ఛఛ ఈ అమ్మ చదువుకునుంటే ఎంత బావుండేది. హాయిగా అక్క బి. ఏ. లో జాయిన్ అయ్యేదికదా!'' అనుకొంటున్న నాకు ఇంతలో అమ్మగావుకేక విన్పించింది. "ఎక్కడున్నావే లక్ష్మి! మాయదారి చదువులొచ్చిపడ్డాయ్! టెన్త్‌క్లాస్ చదువుకొందో లేదో ఎప్పుడూ చేతిలో పుస్తకమే! ఎందుకొచ్చిన చదువులు? ఆడపిల్లల్నిద్దరినీ పెళ్ళిచేసి పంపించక! ఒక్క కొడుకు హాయిగా డాక్టరు చదువుతున్నాడు. వాడు ఇన్ని గంజినీళ్ళు పొయ్యకపోడు. ఆఖరి సంవత్సరమయిపోతే హాయిగా ప్రాక్టీసుపెట్టి రెండు చేతులా సంపాదించిపెడ్తాడు. మొగపిల్లాడికి చదువు చెప్పించినా దండుగలేదు. ఆడపిల్లకి పైచదువులు దండగే. ఇటు కట్నం ఇచ్చుకోవాలి. అటు చదువుకు డబ్బు పొయ్యాలి. ఎందుకు వచ్చిన చదువులు? పెళ్ళిళ్ళు

చేయక '' అంటోంది గట్టిగా.

"అదిగో అలాగే అనొద్దన్నాను. మొగపిల్లాడి చదువుకి వేస్ట్‌లేదూ? ఏం, మా చదువుకు పెట్టిన డబ్బు వేస్టు అవుతోందా? కట్నం ఇవ్వకు. కావాలంటే కట్నం తీసుకోని వాడికే ఇచ్చి చేయి. అంతే కాని ఆడపిల్లకి ఒక చదువు, మొగపిల్లాడికి ఒక చదువు అని ఇక్కడ రాసిపెట్టలేదు. మిమ్మల్ని పైచదువులు చదివిస్తే రెండు చేతులా కాదు నాలుగు చేతుల్తో సంపాదించి పెడ్తాము అ'' అన్నాను కోపంగా.

"చాల్లే, పెద్దదానికి నోరు తక్కువ. నీకు నోరెక్కువ. నోరు తగ్గించుకో. రేపు అత్తారింటికి వెడితే నానా గడ్డి నోట్లో పెట్తారు. దాంతోపాటు ఇంత లక్షణంగా పెంచి పంపించావని నన్ను తిడ్తారు వాళ్ళు. కొంచెం అణిగిమణిగి వుండటం నేర్చుకో. మరీ ఎగిరెగిరి గంతులెయ్యకు'' అంటూ అమ్మ వంటింట్లోకెళ్ళి గొణుక్కొంది కాస్సేపు.

పాపం అనవసరంగా అక్క చదువు ఇంతటితో ఆగిపోయింది. అక్కకు సంబంధాలు చూస్తున్నారు గాని వచ్చిన ప్రతివాళ్ళు గ్రాడ్యుయేట్ కావాలని తిరిగి వెళ్ళిపోతున్నారు. "చూడమ్మా నీ మూలంగా అక్కని చూడటానికి వచ్చినవాళ్ళందరూ గ్రాడ్యుయేట్ కావాలని వెళ్ళిపోతున్నారు. ఇప్పుడు ఉద్యోగం చేస్తున్న ఆడపిల్ల కావాలని కోరుకొంటున్నారమ్మా కొంతమంది యువకులు. ఛ, ఛ, అక్క భవిష్యత్తు పాడుచేసావ్, ఇటు చదువు లేదు, అటుపెళ్ళి లేదు. ఇంట్లో గోళ్ళు గిల్లుకొంటూ కూర్చుంది'' అన్నాను కోపంగా.

కొన్ని రోజులయ్యాక, స్కూలు నుంచి వచ్చానప్పుడే. వంటింట్లోంచి ఆటంబాంబుల్లాంటి కేకలు వినిపిస్తున్నాయి. "కులం గోత్రం లేని పిల్లని తీసుకొనివస్తాడా ఇంటికి, ఏమైనా అంటే రెండు సంవత్సరాల నుంచి పరిచయమంటాడా? నేను ఛస్తే వొప్పుకోను. ఆ పిల్ల ఇంట్లో కాలుపెడితే ఏ నుయ్యో, గొయ్యో చూసుకొంటాను అంతే.'' అంటోంది అమ్మ "కాలాన్నిబట్టి పోవాలి. వాడికి ఇష్టం లేని పెళ్ళి చేసామనుకో వాడికి ఏం సంతోషముంటుంది చెప్పు. మన కాలపు ఆచారాలు, పద్ధతులు మన పిల్లలకోసం మానుకోవాలి. మనం పిల్లలకోసం మారాలి'' అంటున్నారు నాన్నగారు.

"నాన్నగారూ, మీరు చెప్పింది కరెక్ట్'' అన్నాను కొంచెం గట్టిగా.

ఈ కథ రాసి రెండవ బహుమతి పొందిన ఎస్. సి. వి. యస్. శేషాగిరి, మద్రాసు శారదా విద్యాలయంలో 10వ తరగతి పరీక్ష రాశారు. రచనలు చెయ్యడం మీద ఉన్న ఉత్సాహంతోపాటు - హాండీక్రాఫ్ట్స్ మీద, సంగీతం మీదా కూడా ఆమెకు అభిలాష వున్నది.

"చాల్లే, గుడ్డొచ్చి పిల్లని వెక్కిరించినట్లు వుంది. అలాగే వుంది నీ పరిస్థితి చూస్తే నీవా నాకు నీతులు నేర్పేది?'' అంది అమ్మ.

"అమ్మా మీ వదిన అంటే మా మేనత్త కమలమ్మగారు ఏం చేసారో చెప్పు. కొడుకు క్లాస్‌మేట్‌ని లవ్‌చేసి పెళ్ళి చేసుకొంటానంటే తన చేతుల్తో జరిపించి ఇంట్లో ఎలాగో, అలాగా సర్దుకుపోతోంది. ఆవిడ చెడ్డ అయిందా చెప్పు? దూరం చేసుకొందా చెప్పు? నువ్వు అలాగే చెయ్యాలి.'' అంటూ నాన్నగారి వైపు తిరిగాను. "నాన్నగారూ! సాధారణంగా చూస్తున్నాను మన సొసైటీలో లవ్ మ్యారేజస్ తండ్రులు సపోర్టు చేసినంతగా తల్లులు సపోర్ట్ చేయటం లేదు. ఇదే సమస్య మాలాంటి వాళ్ళకి'' అన్నాను. అమ్మని ఎలాగైతే నేం-ఒప్పించి అన్నయ్య పెళ్ళి చేసేటప్పటికి తాతలు దిగివచ్చారు. ఇంక అసలు గొడవలు మొదలయ్యాయి. అత్తగారిగా అమ్మ అథారిటీ చలాయించటం, తనకి మర్యాద సరిగ్గా వదిన ఇవ్వటం లేదనటం, ఒకటేమిటి? ఏదో విధాన పేచీపెట్టటం మొదలు పెట్టింది రోజూ. అన్నయ్య కొన్ని రోజులు చూసి విసుగెత్తి వేరే ఇంట్లోకి మారిపోయాడు. కొన్ని రోజులు బాధపడి చేసేదిలేక వూరుకుంది అమ్మ. "అమ్మా, అన్నయ్య రెండు చేతులా సంపాదించి పెడ్తాడని అన్నావు. అన్నయ్య ఎంత సంపాదించి మీకు ఇస్తున్నాడు?'' అని అడిగాను ఒక రోజు. "చచ్చిన పామును ఇంక చంపకే. నువ్వైనా పైచదువులు చదువు. అక్క భవిష్యత్తు నేనే పాడు చేసాను.'' అని వప్పుకుంది అమ్మ.

ఒక రోజు విమల క్లాసులో వూరికే గొణుక్కుంటూంది. "ఏమిటే ఆ గొణుగుడు?'' అన్నా దాంతో.

"మా అన్నయ్య పెళ్ళి వచ్చే నెల్లో. ఆడపడుచు లాంఛనాలు, కట్నం కూడా లేదు. వూరికే చేసుకొంటున్నారు ఆ పిల్లని. నాన్నగారు, అన్నయ్య కలసి ఈ విధంగా చేస్తున్నారు. నేను, అమ్మ కట్నం, ఆడపడుచు లాంఛనాలు తీసుకోవాలని పేచీ పెడ్తున్నాము. వాళ్ళిద్దరూ ఒప్పుకోవటం లేదు'' అంది విమల.

"నువ్వు ఆడపిల్లవేనా?'' అడిగాను "ఆ సందేహం దేనికి?'' అంది విమల. "ఆడపిల్లవైతే తోటి ఆడపిల్లకి వాళ్ళ పుట్టింటి వాళ్ళు ఏది సంతోషంగా ఇస్తే అదే పుచ్చుకోవాలి గాని ఇలా పేచీలు పెడతారా? మీ అమ్మగారు ఆ కాలం ఆవిడ. మరి నువ్వు ఈ కాలం దానివే! నీ కొచ్చే అత్తారింటివాళ్ళు గొంతెమ్మ కోరికలు కోరితే నీకు పెళ్ళి ఎలా అవుతుందే? మన అమ్మలని మనం ఇంకా ఈ కాలానుగుణంగా మార్చి వాళ్ళలో మార్పు తీసుకుని రావాలి. అంతేగాని వరకట్నం, ఆడపడుచుల లాంఛనాలు కావాలని పట్టు పట్టటం శుద్ధ అవివేకం'' అన్నాను.

"నిజమే! నువ్వు నాకు బ్రెయిన్ వాష్ ఇచ్చావ్'' అంది.

మా ఇంట్లో ఒక రోజు మధ్యాహ్నం కూర్చుని పుస్తకం చదువుకుంటున్నాను. మా పక్కింటికి ఎవరో కొత్తవాళ్ళొచ్చారు. నెలయింది. ఒక పెద్దావిడ కొడుకు, కోడలు, నల్గురు పిల్లలు, ఇద్దరు వయసులో వున్న ఆడపిల్లలు వున్నారా యింట్లో. "అత్తా! మీది పాతకాలం ఆ కాలంలో వుద్యోగం చెయ్యవలసిన పరిస్థితులు మీకు లేవు. ఇప్పుడు సుజాత, సుమ, నేను ముగ్గురం చదువుకున్న వాళ్ళమే! వేన్నీళ్ళకి చన్నీళ్ళతోడైనట్లు సహాయం మనలో మనం చేసుకోకపోతే ఎలా చెప్పండి? పెళ్ళికాని ఆడపిల్లలు బయటి కెళ్ళినంత మాత్రాన చెడిపోతారని మీరు పొరపాటుపడితే ఎలా చెప్పండి? చదువుకుని వూరికే ఇంట్లో కూర్చున్న ఆడపిల్లలకి ఏం తోస్తుంది చెప్పండి? ఇంక మాట్లాడకుండా మీరు ఊరుకోండి. ఇప్పుడు రోజు రోజుకి పెరిగిపోతున్న వస్తువుల ధరలు. మన ఇల్లు మీ అబ్బాయి ఒకరివల్ల నడవదు. సుజాత, సుమల పెళ్ళిళ్ళు చేయాలి. మా ముగ్గురి సంపాదనలో కొంత డబ్బు బ్యాంకులో వేసి సుజాత, సుమల పెళ్ళిళ్ళకి వాడుకోవాలి.'' అంటున్న కోడలితో ఆ ఇంటి అత్తగారు "ఏమోనమ్మా నాకేం తెలియదు. మీ ఇష్టం.

## మెదడుకు మేత సమాధానాలు

1. బీజగణితమును ఉపయోగించకుండా చేస్తే కూతురు, తల్లి వయస్సులలోని సంఖ్యలు తారుమారు కాబట్టి వాళ్ళ వయస్సుల భేదంలోని సంఖ్యల మొత్తం 9 అవుతుంది. (ఏ రెండు సంఖ్యల అంకె అయినా తీసుకొని దానిని తారుమారు చేసి ఎక్కువలో నుండి తక్కువది తీసివేస్తే ఆ వచ్చిన సంఖ్యలు మొత్తం ఎప్పుడూ 9 అవుతుంది కాబట్టి).

కాబట్టి 5 సంవత్సరముల తర్వాత కూడా వాళ్ళ వయస్సుల భేదంలోని సంఖ్యల మొత్తం 9 అవుతుంది. కాని 5 సంవత్సరముల తర్వాత ఆవిడ కూతురి వయస్సు భేదం వయస్సు సమానం. కాబట్టి 5 సంవత్సరముల తర్వాత ఆవిడ కూతురి వయస్సులోని సంఖ్యల మొత్తం 9 కాబట్టి ప్రస్తుత వయస్సులోని సంఖ్యల మొత్తం 4 కాబట్టి ప్రస్తుత వయస్సు 13 సం॥ సరియైన సమాధానం. బీజగణితమును ఉపయోగించి: తల్లి వయస్సు $10x+y$ అనుకొందాం. $x$ మరియు $y$ సంఖ్యలు.

కూతురి వయస్సు $10y+x$ అవుతుంది.

5 సంవత్సరముల తర్వాత వారి వయస్సులు $10x+y+5$, $10y+x+5$, 5 సంవత్సరముల తర్వాత కూతురి వయస్సు తల్లి వయస్సులో సగము

కాబట్టి $$10y+x+5=\frac{10x+y+5}{2}$$

సూక్ష్మీకరించగా $19y-8x=5$

కాబట్టి $$y=\frac{8x-5}{19}$$

$x$ కి విలువ 3 ఇచ్చినప్పుడే $y$ పూర్ణమైన సంఖ్య అవుతుంది.

$x=2$ అయినప్పుడు $y$ విలువ 1 (ఎందుకంటే $x$, $y$ విలువలు భిన్నములు కాకూడదు).

కాబట్టి తల్లి వయస్సు 31 సం॥ కూతురి వయస్సు 13 సం॥

2. మా పిన్నికి వివాహమయినది 20వ శతాబ్దంలో కాబట్టి మొదటి రెండు సంఖ్యలు 1, 9. మనము సంఖ్యలను తలక్రిందులుగా మార్చితే సంఖ్యలుగా చదవగలిగేవి 0,1,6,8,9. తలక్రిందులు చేసినప్పుడు మొదటి, నాలుగవ సంఖ్యలు తారుమారు అవుతాయి (తలక్రిందులయిన సంఖ్యలే) కాబట్టి నాలుగవ సంఖ్య 1 అవ్వాలి. తలక్రిందులు చేసినప్పుడు రెండవ మూడవ సంఖ్యల తలక్రిందుల సంఖ్యలు తారుమారవుతాయి. కాబట్టి 9, 6గా మారి 3వ సంఖ్య అవుతుంది. కాబట్టి అది 3వ సంఖ్య అవాలి. 6ను తలక్రిందులు చేస్తే 9 అవుతుంది అది రెండవ సంఖ్యగా మారుతుంది కాబట్టి మా పిన్ని వివాహమైంది 1961 లో.

3. ప్రమీల ఫోను నంబరు $a, b, c, b, a$ అనుకొందాం. $a, b, c$ సరిసంఖ్యలు కాబట్టి ప్రమీల వయస్సు $2a+2b+c$.

ఫోను నంబరు 11 చే భాగింపబడును కాబట్టి $2a+c=2b$...(i) లేదా $2a+c=2b$ 11...(ii) అవాలి.

ప్రమీల వయస్సు 4 చే భాగింపబడును కాబట్టి (i) నిజము. కాబట్టి ప్రమీల వయస్సు $4b$ అవుతుంది.

ఫోను నంబరు మధ్య సంఖ్య మిగిలిన సంఖ్యల మొత్తమునకు సమానము కాబట్టి $c=a+b$...(iii)

(i), (ii) సమీకరణములను బట్టి $3a=b$

$b$ సంఖ్య కాబట్టి $a=3$ అవ్వాలి.

$a$ సరిసంఖ్య కాబట్టి $a=2$, $b=6$ అవుతుంది కాబట్టి $c=8$. కాబట్టి ఫోను నంబరు 26862 ఈ సంఖ్యలు మొత్తం కలిపితే వచ్చేది కాబట్టి ప్రమీల వయస్సు 24 సంవత్సరాలు.

—షహనాజ్ బతుల్, ఐ. ఐ. టి, ఖర్గపూర్

నల్గురి నోళ్ళలో పడకుండా చూసుకోండి'' అంది

ఈ మాటలు వింటూ నాలో నేను నవ్వుకున్నాను. ''ఈ పెద్ద వాళ్ళకి ఇంత భయమేమిటి బాబు? వీధిలోకి వెళ్ళిన ఆడది చెడిపోతుందని భయం తప్పితే, ఇల్లు ఎలా గడుస్తుందో ఆలోచించరు!'' అనుకున్నాను.

మా పిన్ని కూతురు వరలక్ష్మి ఒక రోజు అనుకోకుండా రిక్షాలోంచి దిగింది. ''ఇదేమిటి చెప్పి పెట్టకుండా ఇలా దిగావు?'' అన్నా పూరుకోకుండా. ''ఏముంది మా ఆడపడుచు నాలుగు రోజుల క్రితం వచ్చింది. ఇంకా ఆవిడ అసూయ సంగతి తెలుసుగా. నా పిల్లలకి మంచి గౌను వేసినా అసూయే. నేను మంచి చీర కట్టుకున్నా అసూయే. ఎందుకో ఆ అసూయ ఆవిడకు. ఆ అసూయతో దెబ్బలాట ఏదో విధంగా పెట్టుకొంటోందావిడ. రెండురోజుల మనశ్శాంతి కోసం ఇక్కడి కొచ్చాను.'' అంది కళ్ళమ్మట నీళ్ళు పెట్టుకుంటూ.

''ఆడవాళ్ళకి అసూయ సహజమైన గుణం. ఎక్కడో కొంతమంది ఆడవాళ్ళకి అసూయ వుండదు. ఈ అసూయ స్వభావంకల వాళ్ళతో వేగడం చాలా కష్టం'' అంది అమ్మ.

అమ్మతో వాదించటం మొదలుపెట్టాను ఒక రోజు. ''పోమ్మా! ఆడపిల్లలకి పెద్ద చదువు లెందుకంటారు? ఆడపిల్లలకి ఆసక్తి వున్నంత వరకూ చదివించటమే శ్రేయస్కరం. ఉద్యోగంలో చేర్పించే ముందు ఆ వుద్యోగం వాళ్ళకి నచ్చిందా? లేదా? అని ఆలోచించాలి. అలాగే జనాభా సమస్య. కూతురి ఇబ్బందుల్ని గాని, కొడుకు ఇబ్బందుల్ని గాని తెలుసుకోకుండా నలుగుర్ని, ఐదుగుర్ని కనమంటూ వుంటారు. వాళ్ళ పరిస్థితులు ఎలాంటివో మీరు ఆలోచించారా? పెళ్ళిచూపుల సమస్య కూడ ఇలాంటిదే! ప్రతి ఒక్క మొగపిల్లవాడికి గంగిరెద్దులాగా అలంకరించి ఆడపిల్లని తీసుకొచ్చి పెళ్ళి చూపులకి కూర్చోపెడతారు. ఒకొక్కప్పుడు అసలైన పెళ్ళికొడుకు వంకలు పెట్టకపోయినా మీ పెద్దాళ్ళే వంకలు పెట్టి పెళ్ళికాకుండా చేస్తుంటారు. కులమత సమస్య తీసుకొన్నా అంతే. ఇష్టపడ్డవాళ్ళని ఇచ్చి పెళ్ళి చేయకుండా, కులమతాలని అడ్డు తీసుకొనివచ్చి ఆడపిల్లల పెళ్ళిళ్ళు ఆపు చేస్తూంటారు. ఇంట్లో పెద్దవాళ్ళైన మొగవాళ్ళు ఒప్పుకొన్నా మీ పెద్ద ఆడవాళ్ళే చెడగొడ్తారు. ఇంట్లో మొగపిల్లల్ని ఎక్కువ ప్రేమగా చూడటం ఆడపిల్లల్ని తక్కువ చూడటం, మీ తల్లుల చేస్తున్నపనే! కొడుకూ, కూతురూ, ఒకే క్లాసు చదువుతూన్న కొడుకుని నెత్తిమీద పెట్టుకోవటం, ఇంటిపని చెప్పక పోవటం, కూతుర్ని తక్కువగా చూసి పురుషాధిపత్యాన్ని ఎక్కువ చేస్తున్నది మీ తల్లులే.'' అన్నా కోపంగా.

''చాల్లే వాగుడు ఎక్కువైంది'' అంటూ అమ్మ లోపలికి వెళ్ళిపోయింది.

మా పిన్ని కూతురు వరలక్ష్మి నావైపు ఎగాదిగా చూస్తూ ''నువ్వు చెప్పినవి అన్నీ బావున్నాయి. మన ఆడవాళ్ళ మనస్తత్వం, మారనంతవరకు మన సమాజంలో మార్పురాదు రాబోదు. ఇది తీరని సమస్య'' అంది నెమ్మదిగా. ❋